# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక






అమలాపురం | సంపుటి : 10 సంచిక : 33 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 25 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 33 25-03-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## నీటి ఎద్దడి రాకుండా..

# చర్యలు తీసుకోండి..

## చంద్రబాబు ఆదేశం

▸▸ వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష..



అమరావతి మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వేసవి కాలంలో తాగునీటి సమస్యను ఎదుర్కొనే ప్రమాదాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలను ప్రకటించారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ తాగునీటి కొరత తలెత్తకుండా అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకుని తగిన ముందస్తు ప్రణాళికను రూపొందించుకోవాలని,

- తరువాయి 2లో..

## అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుపై

# చంద్రబాబు స్పందన



అమరావతి మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుపై చంద్రబాబు స్పందన దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు కావడం విశేషంగా మారింది. భారతీయ కాఫీ ప్రియులకు ఇది నిజంగా గుడ్ న్యూస్. ఇకపై పార్లమెంటు ఆవరణలోనే అరకు కాఫీ రుచిని ఆస్వాదించే అవకాశం లభించనుంది. ఈ గొప్ప పరిణామంపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందిస్తూ, “మన్ కీ బాత్” కార్యక్రమంలో అరకు కాఫీ గురించి ప్రస్తావించి ప్రోత్సహించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పార్లమెంటు ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన లోక్‌సభ స్పీకర్

- తరువాయి 2లో..

## శాశ్వత ఉద్యోగులకు ప్రత్యేక దర్శనం!



తిరుమల మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం ఈవో శ్యామలరావుతో కలిసి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ మేరకు ఆయన బోర్డు తీర్మానాలను వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శాశ్వత ఉద్యోగులకు మూడు నెలలకు ఒకసారి సుపథం దర్శనం కల్పిస్తామని బీఆర్ నాయుడు తెలిపారు. సుపథం టికెట్ ఇచ్చి శ్రీవారి దర్శనం కల్పిస్తామని చెప్పారు. తిరుమలలో లైసెన్స్ లేని దుకాణాలను ఖాళీ చేయిస్తామని తెలిపారు.

**టీటీడీ కీలక నిర్ణయాలు శాశ్వత**

**టీటీడీ బోర్డు చేసిన ముఖ్య తీర్మానాలు ఇవే..**

**అంతర్జాతీయ ఆలయాల నిర్మాణం:** ఇతర దేశాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణాల కోసం

- తరువాయి 2లో..

## మాజీ స్పీకర్ తమ్మినేని డిగ్రీపై ప్రభుత్వ విచారణ!



అమరావతి మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైసీపీ నేత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం డిగ్రీ వ్యవహారంపై రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విచారణ చేపట్టనున్నారు. వైసీపీ శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అయిన తమ్మినేని నకిలీ డిగ్రీ ధ్రువీకరణ పత్రాలతో మోసం చేస్తున్నారని, దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని తాను ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్టు ఎమ్మెల్యే కూన రవికుమార్ నిన్న తెలిపారు. తమ్మినేని తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఎన్నికల్లో నామినేషన్ వేసినట్టు ఎమ్మెల్యే ఆరోపించారు. తన ఫిర్యాదుపై స్పందించిన ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) ఎస్. సురేశ్ కుమార్ దీనిపై విచారణ చేపట్టాల్సిందిగా రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌ను ఆదేశించినట్టు ఎమ్మెల్యే తెలిపారు.



ఉగ్రవాదులు చొరబడే అవకాశం ఉంది

# జాగ్రత్త.. !

సముద్ర తీర ప్రజలకు రజనీకాంత్ హెచ్చరిక

వివరాలు 2లో..



27వ తేదీన పోలవరం సందర్శించనున్న చంద్రబాబు

- వార్త 2లో..

## ఉద్యోగులకు తీపికబురు..

## ఖాతాల్లో జమ అవుతోన్న నిధులు..

- ▸▸ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త..
- ▸▸ GLI, GPF బకాయిలు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం..
- ▸▸ దాదాపు రూ.6,200 కోట్లు చెల్లించాలని సీఎం ఆదేశాలు..
- ▸▸ ఉద్యోగుల ఖాతాల్లో జమ అవుతోన్న నిధులు..

అమరావతి మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉద్యోగులకు శుభవార్త చెప్పింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల క్రితమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు.. దాదాపు 6,200 కోట్ల రూపాయాలు చెల్లించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇవాల్టి నుంచి ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి. %+ూ×, ‡ూఫీ% బకాయిలు విడుదల చేసింది ఏపీ ప్రభుత్వం.. మొత్తం 6 వేల 200 కోట్ల రూపాయలు విడుదల చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేయడంతో.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు విడుదల అవుతున్నాయి.. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి.. రేపు లేదా ఎల్లుండి సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు.. ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ధృవీకరించారు.. బకాయిలు విడుదల చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నారు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు, ఉద్యోగులు..

## అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ

### జార్జియా నేషనల్ యూనివర్సిటీ ఒప్పందం -మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఓయూ



అమరావతి మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో అమరావతిలో ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ ఎస్ఇయు (జి.ఎన్.యు)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జి.ఎన్.యు, ఎపి ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి జి.ఎన్.యు సుమారు రూ. 1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో జి.ఎన్.యు బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు.

రాష్ట్రంలో ఉన్నతవిద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్ పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన విద్య, సాంకేతికలను అందించడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రోగ్రామ్ లలో ముఖ్యంగా టెక్నాలజీ, బిజినెస్, ఆరోగ్య హెల్త్ కేర్ లలో జివిన్ యు నైపుణ్యాలను అందిస్తుంది. అధ్యాపకులు, విద్యార్థుల నడుమ నాలెడ్జి షేరింగ్ ను సులభతరం చేయడం, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ప్రపంచ విద్యా వ్యవస్థల అభ్యసన విధానాలపై అవగాహన కల్పిస్తుంది. అంతర్జాతీయంగా ప్రస్తుత ట్రెండ్ కు అనుగుణంగా పాఠ్యాంశాలను ఆధునీకరించడం, మెరుగుపర్చడంతోపాటు ఏఐ వంటి రంగాల్లో ఉత్తమ పద్ధతులపై విద్యార్థులకు జివిన్ యు శిక్షణ ఇస్తుంది. ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు, ఆవిష్కరణల ఆధారిత ప్రాజెక్టులకు అవకాశాలను కల్పిస్తుంది. రాష్ట్రంలో సాంకేతిక విద్య, పారిశ్రామిక పురోగతికి దోహదం పడుతుంది. ఎంఐటి వంటి ప్రపంచస్థాయి సంస్థలతో జి.ఎన్.యు సంబంధాలు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా నైపుణ్యాలు, అర్హతలతో కూడిన విద్యార్థులను సన్నద్ధం చేసి... జాతీయ, అంతర్జాతీయస్థాయి ఉపాధి అవకాశాలకు ఊతమిస్తుంది. 2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ ఎస్ఇయు జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక,

- తరువాయి 2లో..

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## సమ సమాజమా? సంక్షేమ రాజ్యమా?

సామ్యవాద సమాజాన్ని నిర్మించడానికి ఇండియా కమ్యూనిస్టు పార్టీలు రెండు మార్గాలను ఎంచుకున్నాయి. మొదటిది- సాయుధ పోరాటం. రెండోది- పార్లమెంటరీ ఎన్నికలు. ఆయా పార్టీల నాయకులు అభిమానులు ఒప్పుకోవచ్చు ఒప్పుకోకపోనూవచ్చు గానీ, అవి ఎంచుకున్న రెండు మార్గాలూ ఇప్పుడు దాదాపు మూసుకునిపోయాయి.

"దేశాలు స్వాతంత్ర్యాన్ని, జాతులు విముక్తిని, ప్రజలు విప్లవాన్ని కోరుకుంటున్నారు" అంటూ కమ్యూనిస్టు పార్టీలు ఓ యాభై ఏళ్ళ క్రితం చాలా గట్టిగా మాట్లాడేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఉద్యమాల్లో పాతవాళ్ళు తగ్గిపోతున్నారుబీ కొత్తవాళ్ళు రావడం లేదు. ఇది నేటి వాస్తవ స్థితి. దీనికి కారణం ఆ యా పార్టీలు అనుసరించిన విధానాలా? మరొకటా? అనే చర్చల వల్ల ఇప్పుడు ప్రయో జనం లేదు. చరిత్రలో జరిగిందేదో జరిగిపోయింది. జరగాల్సిందేమిటీ? అనేదే చర్చనీయాంశం కావాలి.

### ప్రత్యామ్నాయ మార్గాలు

సోషలిస్టు కలను సాకారం చేసుకోవడానికి అభిమా నులు వందేళ్ళు ఎదురుచూడటమే మహత్తర విషయం. దీర్ఘకాల పోరాటం కనుక ఇంకో వందేళ్ళు ఆగాలి అని ఎవరయినా చెప్పవచ్చు. వందేళ్ళు గడిచిపోయాయి కనుక సహజంగానే ఒక ప్రశ్న తలెత్తుతుంది. సమ సమాజం కుదరకపోతే దానికి దగ్గరి ప్రత్యామ్నాయాలు ఏమిటీ? అనేది.

దానికి వెంటనే స్ఫురించే సమాధానం సంక్షేమ రాజ్యం. నార్డిక్ దేశాలయిన స్వీడన్, నార్వే, డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌లాండ్ సంక్షేమ దేశాలని చాలామందికి తెలుసు. పశ్చిమ యూరప్‌లో జర్మనీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, బెల్జియం, స్విట్జర్లాండ్ కూడా తమవైన పద్ధతుల్లో సంక్షేమ రాజ్యాలని బయటికి అంత తెలీదు. వీటిల్లో జర్మనీ రాజకీ యార్థిక పరిణామాలతో ఇండియాకు పోలికలున్నాయి.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత 1919 నుండి 1933 వరకు జర్మనీలో కొనసాగిన 'వైమర్ రిపబ్లిక్'ను స్థూలంగా ప్రజాస్వామ్యయుత పాలన అనవచ్చు. 1933 నుండి 1945 వరకు అడాల్ఫ్ హిట్లర్ 'నేషనల్ సోషలిస్ట్ జర్మన్ వర్కర్స్ పార్టీ' పేరిట 'నాజీ' పాలన సాగించాడు. కార్పొరేట్ మతతత్త్వ నియంతృత్వానికి గరిష్ఠ రూపం... నాజీజం. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ఓడిపోయిన తరువాత జర్మనీ 'మిత్రరాజ్యాల' అధీనంలో వలస దేశంగా మారిపోయింది. ఆ దేశాన్ని నాలుగు ముక్కలు చేసి యూకే, ఫ్రాన్స్, అమెరికా, రష్యాలు తలో భాగాన్ని తమ అధీనంలోనికి తీసుకున్నాయి.

ఓ నాలుగేళ్ళు ప్రత్యక్ష వలస పాలన సాగాక జర్మనీ రెండుగా విడిపోయింది. అమెరికా, యూకే, ఫ్రాన్స్‌ల ప్రాబ ల్యంలోని పశ్చిమ ప్రాంతం 1949 మే 23న 'ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ' (ఎఫ్‌ఆర్‌జీ)గా అవతరించింది. అదే ఏడాది అక్టోబరు 7న రష్యా ప్రాబల్యంలోని తూర్పు ప్రాంతం 'జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్'గా ఏర్పడింది. అప్పట్లో పశ్చిమ జర్మనీని పెట్టుబడిదారీ దేశంగానూ, తూర్పు జర్మనీని సోషలిస్టు దేశంగానూ చెప్పు కునేవారు.

కారణాలు ఏమైనాగానీ, తూర్పు జర్మనీవాళ్ళకు పశ్చిమ జర్మనీ మీద గొప్ప మోజు వుండేది. వాళ్ళు పెద్ద ఎత్తున పశ్చిమ జర్మనీకి వలస పోయేవారు. దీనిని అరికట్టడానికి బెర్లిన్ నగరాన్ని రెండు ముక్కలు చేసి 1961 ఆగస్టు నెలలో అడ్డంగా భారీ గోడ కట్టింది తూర్పు జర్మనీ. దీనికి 'ఫాసిస్టు వ్యతిరేక రక్షణ గోడ' అని గొప్ప పేరు పెట్టారు. అయినా జీడీఆర్ నుండి వలసలు ఆగలేదు.

హంగేరీ, జకోస్లోవేకియాల మీదుగా పశ్చిమ జర్మనీకి చేరు కోవడం మొదలెట్టారు. 1980ల చివర్లో తూర్పు జర్మనీతో పాటు పోలాండ్, హంగేరి, చెకోస్లావియా, రొమేనియా, బల్గేరియా తదితర తూర్పు యూరోప్ దేశాల్లోనూ సోష లిస్టు పాలకులకు వ్యతిరేకంగా నిరసనలు మొదల య్యాయి. ఇవి ముదిరి 1989 నవంబరు 9న బెర్లిన్ గోడను కూల్చేశారు. ఆ తరువాత ఆరు దేశాలు సంయుక్తంగా చర్చించి 1990 అక్టోబరు 3న తూర్పు జర్మనీని ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీలో విలీనం చేశాయి.

### జర్మనీ, ఇండియాల సామ్యం...

రెండు జర్మనీల విలీనం అంటే విధానపరంగా పెట్టుబడిదారీ, సోషలిస్టు సమాజాల సంకీర్ణం అని అర్థం. ఇప్పటి జర్మనీలో ఈ రెండు ధోరణులేగాక ఉదారవాదం, మతవాదం తదితర అనేక ధోరణులు కనిపిస్తాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మితవాదులు పుంజుకున్న ప్పటికీ మధ్యేవాదులకు అధికారం దక్కింది. మనలాగే ప్రజాస్వామిక, నాజీయిస్టు, వలస, సోషలిస్టు, పెట్టుబడి దారీ దశలన్నింటినీ చవిచూసిన జర్మనీ ఇప్పుడు పశ్చిమ యూరప్‌లో ఒక మెరుగయిన సంక్షేమ రాజ్యంగా కొనసాగుతోంది. ఇండియా, జర్మనీ స్థూల జాతీయోత్ప త్తులు కూడా దాదాపు సమానం.

ఇప్పటి ఇండియా ప్రభుత్వ స్వభావం మీద ఫాసిస్టా? కొత్త ఫాసిస్టా? సగం ఫాసిస్టా? అంటూ చర్చ సాగుతోంది. మన దేశంలో కార్పొరేట్ మతతత్త్వ నియంతృత్వం కొన సాగుతోందనే అభిప్రాయం బలపడుతోంది. దేశంలోని సహజ వనరుల్ని, మౌలికరంగాలను ఎలాగూ కార్పొరేట్ల పరం చేసేస్తారు.

మనం గతంలో ఎన్నడూ ఊహించనంతటి భీకర విస్తాపన సాగుతుంది. దానిని ఇప్పట్లో ఎవరూ ఆపలేరు. సోషలిజం సాధించగల సత్తాగల పార్టీ ఒక్కటీ కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో ఆచరణాత్మకంగా ఒక సంక్షేమ రాజ్యాన్ని ఆశించడం ఒక్కటే సమంజసంగా ఉంటుంది. మనం ఆ దిశగా ఆలోచించాలి. దానికోసం ప్రయత్నించాలి.

## 27వ తేదీన పోలవరం సందర్శించనున్న చంద్రబాబు



**ఏలూరు, పోలవరం మార్చి 24(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఈనెల 27వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పరిశీలన చేసేందుకు విచ్చేయుచున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ప్రాజెక్ట్ సైట్ లో పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ సమావేశపు హాలులో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు పోలవరం విచ్చేస్తారని, ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులందరూ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులలో డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 , వైబ్రో కంప్రెషన్, తదితర పనులను పరిశీలించే అవకాశం ఉందన్నారు. అనంతరం అధికారులతో సమీక్షిస్తారన్నారు.

**ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు**

ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించే ప్రదేశాలలో పనుల ప్రగతి సూచించే విధంగా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి, వివరాలు సీఎం కి తెలియజేయాలన్నారు. ఆయా ప్రదేశాలలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలనీ పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే శాసనసభ్యులు, ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముఖ్యమంత్రివర్యులు పాల్గొనే ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, వడదెబ్బ నివారణకు సంబందించిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అంతకుముందు డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 , వైబ్రో కంప్రెషన్, తదితర పనులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ రమణ, పోలవరం ప్రాజెక్ట్ సూపెరింటెండెంటింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు, డిఈ డి.శ్రీనివాస్, సిఐ బాల్ సురేష్ బాబు, ఎస్ఐ పవన్ కుమార్, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులు చొరబడే అవకాశం ఉంది, జాగ్రత్త..

### సముద్ర తీర ప్రజలకు రజనీకాంత్ హెచ్చరిక

ఉగ్రవాదుల చొరబాట్ల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ ఓ వీడియో ప్రకటన విడుదల చేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా చొరబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మన దేశ కీర్తిని పాడు చేసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి దారుణాలకు తెగబడతారని తెలిపారు. ఈ సందర్భంగా 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను ఉదహరించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సీఐఎస్‌ఎఫ్ జవాన్లు 100 మంది పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించి, కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి ఉత్సాహం నింపాలని రజనీకాంత్ కోరారు.

## నీటి ఎద్దడి రాకుండా.. చర్యలు తీసుకోండి..

ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**సమీక్షలో ముఖ్యమంత్రి ఆదేశాలు**

సచివాలయంలో జరిగిన సమీక్షలో డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు వేసవి ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి తాగునీటి సమస్య పరిష్కారానికి సంబంధించి వివిధ అంశాలపై చర్చించడంతో పాటు, అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో, ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం సేకరించి ప్రజలకు అప్రమత్తత సూచనలు ఇవ్వాలని సీఎం సూచించారు. ముఖ్యంగా- ఎండ వేడిమి గురించి మొబైల్ అలర్ట్స్ ద్వారా సమాచారం అందించడం. ప్రజలకు నీటిని తగినన్ని సార్లు తాగేలా అవగాహన కల్పించడం. వడదెబ్బ సమస్యలను నివారించేందుకు మెడికల్ సెంటర్లను సిద్ధంగా ఉంచడం.

**మజ్జిగ పంపిణీ కేంద్రాలు**

వేసవి వేడిమిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా బస్ స్టాండ్‌లు, మార్కెట్లు, కూలీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీఓలు ముందుకు వచ్చినట్లయితే, వారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో తాగునీటి సమస్య తలెత్తే అవకాశాన్ని గుర్తించి, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ముఖ్యంగా-ఎండల్లో పశువులకు తగిన నీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు. గ్రామాల్లో తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు రూ. 35 కోట్లతో 12,138 నీటి తొట్ల నిర్మాణం. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి రూ. 39 కోట్ల విడుదల. చెరువుల పూడికతీత, ఫామ్ పాండ్స్ నిర్మాణం ద్వారా భూగర్భజలాలను రీఛార్జ్ చేయడం.

**వాటర్ బెల్ విధానం**

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం, రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 'వాటర్ బెల్' విధానాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యార్థులు తరచుగా నీరు తాగేలా ఈ చర్యను అనుసరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేసవి కాలంలో అగ్నిప్రమాదాల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని దృష్టిలో ఉంచుకుని, అడవుల్లో కార్చిచ్చును నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా- అగ్నిప్రమాదాల నివారణకు డ్రోన్లతో పర్యవేక్షణ. అగ్ని ప్రమాదాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు.

**ఉపాధి హామీ పనులు**

వేసవిలో ఉపాధి హామీ కూలీలకు తగిన పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా- ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు పనులు ముగించేందుకు వీలుగా మార్పులు. కూలీలకు పని ప్రదేశంలో తాగునీరు, ఊరట కేంద్రాల ఏర్పాట్లు. వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం. మున్సిపల్ కార్మికులు ఎక్కువగా ఎండలో పని చేయాల్సి వస్తుంది. అందువల్ల: మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల లోపు బయట పనులు అప్పగించకుండా ఉండాలి. అన్ని ఆసుపత్రుల్లో వడదెబ్బ చికిత్సకు ప్రత్యేక విభాగాల ఏర్పాటు. మారుమూల ప్రాంతాల్లో దోమల నివారణ చర్యల చేపట్టడం. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను రూపొందించింది. తాగునీటి సమస్యలతో పాటు, వడదెబ్బ నివారణ, పశువులకు తగిన నీటి అందుబాటు, పాఠశాల విద్యార్థుల రక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యంగా, విపత్తు నిర్వహణ, ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖలు సమిష్టిగా పనిచేసి, ప్రజలకు కష్టాలు రాకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నాయి.

## అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుపై చంద్రబాబు స్పందన

ఓం బిర్లాకు ధన్యవాదాలు తెలిపారు."ఈ ప్రత్యేకమైన ఘట్టాన్ని నిజం చేసేందుకు తోడ్పాటుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇది మన గిరిజన రైతుల గర్వించదగిన విజయం. వారి అంకితభావం, కృషి అరకు కాఫీకి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. మనం ప్రతి కప్పు కాఫీ తాగినప్పుడు, మన గిరిజన రైతుల శ్రమను గుర్తించాల్సిన అవసరం ఉంది," అని చంద్రబాబు భావోద్వేగంగా తెలిపారు.

**పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్: గిరిజన రైతులకు గౌరవ సూచకం**

అరకు ప్రాంతంలోని గిరిజనులు ఏళ్ల తరబడి సేంద్రీయ విధానంలో కాఫీని సాగుచేస్తూ, దానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. వారి కృషికి గౌరవంగా పార్లమెంటులో స్టాల్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం. ఇది కేవలం కాఫీ వ్యాపారానికే కాకుండా, గిరిజన రైతుల జీవనోపాధికి కూడా కొత్త అవకాశాలను తెరవనుంది. పార్లమెంటు ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవ దృశ్యాలను చంద్రబాబు తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఈ విశేష ఘటన గిరిజన రైతుల కష్టాన్ని ప్రతిబింబిస్తుందని, వారి సంక్షేమానికి ఇది మరింత తోడ్పాటునందిస్తుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

**మోదీ, చంద్రబాబు ప్రోత్సాహంతో అరకు కాఫీ మరింత ముందుకు**

అరకు కాఫీ గొప్పతనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనూ పలు సందర్భాల్లో ప్రశంసించారు. "మన్ కీ బాత్" కార్యక్రమంలో అరకు కాఫీ ప్రాముఖ్యతను వివరించడం ద్వారా, దీని ప్రాచుర్యాన్ని మరింత పెంచారు. ఇప్పుడు పార్లమెంటులో ప్రత్యేకంగా స్టాల్ ఏర్పాటు చేయడంతో, అది మరింత మంది దృష్టికి వచ్చింది.ఈ సందర్భంగా పలువురు నేతలు, ఎంపీలు కూడా అరకు కాఫీ రుచి ఆస్వాదించారు. ఇది దేశంలోని ఇతర ప్రాంతాల్లోని రైతులకు స్ఫూర్తినిచ్చే అంశంగా మారింది.

**గిరిజన రైతుల హర్షం**

పార్లమెంటులో అరకు కాఫీకి ప్రత్యేక స్థానం లభించడం గిరిజన రైతుల ఆశలను రెట్టింపు చేసింది. వారి కృషికి దేశవ్యాప్తంగా గుర్తింపు రావడం సంతోషకరమైన విషయమని, దీనివల్ల వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అరుకు కాఫీకి దేశ రాజధానిలో ప్రత్యేక స్థానం దక్కడం, గిరిజన రైతుల కృషికి లభించిన మరొక గొప్ప గుర్తింపు. ముఖ్యంగా, సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మద్దతుతో ఇది మరింత ప్రాచుర్యం పొందింది. ఇప్పుడీ ప్రత్యేకమైన కాఫీని పార్లమెంటులో తాగే అవకాశం లభించడం గర్వించదగిన విషయం. ఈ విజయంతో, అరకు కాఫీ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందేలా ముందుకు సాగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## శాశ్వత ఉద్యోగులకు ప్రత్యేక దర్శనం!

ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు. ఆస్తుల పరిరక్షణ: టీటీడీ ఆస్తులను రక్షించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు. న్యాయపరమైన వివాదాలు: టీటీడీ భూముల న్యాయపరమైన వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు. హిందూయేతర ఉద్యోగుల తొలగింపు: టీటీడీ లో విధులు నిర్వహిస్తున్న హిందూయేతర ఉద్యోగుల తొలగింపుపై తీర్మానం. రాష్ట్రాల రాజధానుల్లో ఆలయాలు: వచ్చే ఏడాది కాలంలో వివిధ రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు.

గ్రామాల ఆలయాలకు ఆర్థిక సాయం: అర్ధాంతరంగా ఆగిపోయిన గ్రామాల ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం.

అక్రమాల విచారణ: శ్రీనివాస సేవా సమితి పేరుతో కైంకర్యాల సరఫరాలో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశం.

పునరుద్ధరణ: టీటీడీ మూలాలున్న ప్రాంతాల్లోని ఆలయాల పునరుద్ధరణకు తీర్మానం.

అనధికార హాకర్ల తొలగింపు: తిరుమలలో అనధికార హాకర్ల తొలగింపునకు విజిలెన్స్, రెవెన్యూ అధికారులతో కమిటీ ఏర్పాటు.

వృద్ధులు, దివ్యాంగులకు దర్శనం: వృద్ధులు, దివ్యాంగులకు ఆఫ్‌లైన్‌లో దర్శన టికెట్లు కేటాయిస్తూ, పూర్వ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయం.


టీటీడీ బడ్జెట్: రూ.5,258.68 కోట్లతో 2025-26 బడ్జెట్‌కు ఆమోదం.

గదుల ఆధునీకరణ: రూ.772 కోట్లతో తిరుమల గదుల ఆధునీకరణకు నిర్ణయం. కాగా, టీటీడీ బోర్డు తీసుకున్న ఈ కీలక నిర్ణయాలు భక్తులకు మరింత సౌకర్యాన్ని అందించనున్నాయి.

## అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ

అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జివిఎన్ యు ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో జివిఎన్ యు వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్తాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, చైర్మన్ హష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్త, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు హమాస్ పొలిట్‌బ్యూరో సభ్యులు హతం..!





**దక్షిణ గాజాలోని నాజర్ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ బలగాలు తీవ్రస్థాయిలో దాడులు చేశాయి. వీటిల్లో ఐదుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో హమాస్ రాజకీయ విభాగం నాయకుడు ఇస్మాయిల్ బర్హూమ్‌గా గుర్తించారు. ఆ గ్రూపు పొలిట్ బ్యూరోలో అతడు సభ్యుడు కూడా. ఈ దాడితో ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేసే ప్రాంగణంలో భారీగా మంటలు వ్యాపించాయి.**

మరోవైపు ఈ దాడిపై ఇజ్రాయెల్ కూడా స్పందించింది. ఆసుపత్రి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న హమాస్ ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని పేర్కొంది. ఈ వాదనను మాత్రం ఆ మిలిటెంట్ సంస్థ కొట్టిపడేసింది. బర్హూమ్‌కు ఆ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించింది.

ఇజ్రాయెల్ ఇటీవల తన దాడులను తిరిగి ప్రారంభించడంతో నాజర్ ఆసుపత్రి క్షతగాత్రులతో కిక్కిరిసిపోయింది. వరుస వైమానిక దాడులతో వందల మంది మృతి చెందడంతో వారి మృతదేహాలను ఇక్కడే భద్రపర్చారు. ఈ యుద్ధం మొదలైన నాటినుంచి కనీసం 50,000 మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆదివారం గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ మాత్రం పౌరుల మరణాలకు హమాస్ కారణమని చెబుతోంది. అత్యంత రద్దీ ప్రదేశాల్లో అది కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. ఇక ఆదివారం ఇజ్రాయెల్ చేసిన దాడిలో ఆ మిలిటెంట్ సంస్థ పొలిట్ బ్యూరో సభ్యుడు సలా బర్దావిల్ కూడా మరణించినట్లు ప్రకటించింది. గాజాలోని వేల మందిని ఇళ్లు ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. దీంతో రఫా నుంచి చాలా కుటుంబాలు కాలినడకన మువాసి అనే ప్రాంతానికి వెళుతున్నారు.

# గాజాలో ఆగని మృత్యుఘోష



దేర్ అల్-బలాహ్: గాజాలో మరణ మృదంగం మోగుతూనే ఉంది. శనివారం రాత్రి నుంచి ఇజ్రాయెల్ నిర్వహిస్తున్న దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 50,021 మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. 1.13 లక్షల మంది గాయపడినట్లు తెలిపింది.

2023 అక్టోబరు 7న హమాస్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఖాన్ యూనిస్ నగరంపై ఆదివారం ఇజ్రాయెల్ నిర్వహించిన దాడిలో హమాస్ కీలక నేత సలాహ్ అల్ బర్దావీల్(66) మృతి చెందారు. ఆయన భార్య కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఖాన్ యూనిస్ శరణార్థి శిబిరంలో జన్మించిన బర్దావీల్.. హమాస్ సీనియర్ నేత యాహ్యా సిన్వర్‌కు సన్నిహితుడు. హమాస్ రాజకీయ విభాగానికి నాయకుడు కూడా. ఇజ్రాయెల్ దాడుల్లో సిన్వర్, ముస్తాహాలు చనిపోయినప్పటి నుంచి బర్దావీలే హమాస్‌లో కీలకనేతగా వ్యవహరిస్తున్నారు. గాజా నుంచి పాలస్తీనియన్లను తరలించేందుకు కొత్త డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. దీనికి ఆ దేశ మంత్రిమండలి శనివారం ఆమోదం తెలిపింది. గాజా నుంచి పాలస్తీనియన్లు జోర్డాన్, ఈజిప్టు తదితర దేశాలకు శాశ్వతంగా తరలివెళ్లాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్.. ఇందుకోసం ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం గమనార్హం.

# నా చిత్రాన్ని చెత్తగా గీశారు.. ఆ ఆర్టిస్ట్ వృద్ధురాలైపోయింది: ట్రంప్

బిజినెస్ టైకూన్ అయిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ఆహార్యం విషయంలో చాలా శ్రద్ధ చూపిస్తారు. ఇటీవల ఆయనకు ఓ చిత్రం ఆగ్రహం తెప్పించింది. పైగా దానిని ఓ రాష్ట్ర గవర్నర్ చట్టసభలో అలంకరించడాన్ని ఆయన తట్టుకోలేకపోయారు. సోషల్ మీడియా వేదికగా ఆ చిత్రాన్ని తొలగించాలని ఆయన సూచించారు. అంతేకాదు.. సదరు గవర్నర్ ఉద్దేశపూర్వకంగా అలాంటి దానిని అక్కడ ఏర్పాటుచేశారని ఆరోపించారు. ఈమేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. "ఎవరూ తమ చెత్త ఫొటోలు, చిత్రాలను ఇష్టపడరు. కానీ, కొలరాడో స్టేట్ క్యాపిటల్ భవనంలో మిగిలిన అధ్యక్షుల చిత్రాలతో పాటు నాది అలాంటిది ఏర్పాటుచేశారు. నా భవిష్యత్తులో కూడా అంత చెత్త చిత్రాన్ని నేను చూడనేమో. దానిని ఉద్దేశపూర్వకంగానే ఏర్పాటుచేశారు.

అదే ఆర్టిస్ట్ అధ్యక్షుడు ఒబామా చిత్రాన్ని కూడా గీసింది. అది అద్భుతంగా వచ్చింది. కానీ నా చిత్రం మాత్రం నిజంగా అత్యంత చెత్తగా ఉంది. ఆమె వృద్ధురాలు కావడంతో.. తన ప్రతిభను కోల్పోయినట్లు ఉంది. అక్కడ జరిగే ఏ కార్యక్రమంలో అయినా నా ఫొటో లేకపోయినా ఏమీ అనుకోను కానీ.. ఇలాంటిది మాత్రం ఉంచటాన్ని ఇష్టపడను. కొలరాడో నుంచి చాలామంది ఫోన్లు చేసి ఫిర్యాదు చేస్తున్నారు" అని మండిపడ్డారు. అంతేకాదు.. ఆ రాష్ట్ర ర్యాడికల్ లెఫ్ట్ గవర్నర్ జారెడ్ పోలిస్‌కు క్రైమ్‌ను అదుపుచేయడం రాదని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాల గ్యాంగ్‌లను ఆయన అదుపు చేయలేకపోతున్నారని విమర్శించారు. అయితే తాము వారి బారినుంచి కాపాడతామని ట్రంప్ పేర్కొన్నారు. ఆ చిత్రాన్ని తొలగించాలని కోరారు.

# వెనిస్‌లో జెఫ్ బెజోస్ పెళ్లి వేడుక!

**ప్రపంచ రెండో సంపన్నుడు, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మళ్లీ వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. 2023లో ప్రియురాలు లారెన్ శాంచెజ్‌తో ఆయనకు నిశ్చితార్థం అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరలోనే వారు కొత్త జీవితంలోకి అడుగుపెట్టనున్నట్లు సమాచారం. ఈ వేసవిలో ఇటలీలో ఘనంగా నిర్వహించే ఈ వేడుకకు వెనిస్ వేదిక కానుందని అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి.**



ఇటలీ తీరంలో బెజోస్‌కు ఉన్న 500మిలియన్ డాలర్ల విలాస నౌకలో జూన్‌లో వీరి వివాహ వేడుకలు జరగనున్నట్లు సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. 2023లో ఫ్రాన్స్‌లో వెకేషన్‌కు వెళ్లిన సందర్భంలో ఓ లగ్జరీ నౌకలో 2.5 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.21కోట్లు) గులాబీ రంగు వజ్రాల ఉంగరం ఇచ్చి బెజోస్ ఆమెకు ప్రపోజ్ చేసినట్లు అప్పట్లో కథనాలు వెలువడ్డాయి.


### డాల్ఫిన్లు వచ్చింది అందుకే..!

54 ఏళ్ల లారెన్ గతంలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె దాతృత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. బెజోస్, లారెన్ 2018 నుంచే డేటింగ్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే, 2019 వరకు ఆ విషయం బయటకు రాలేదు. అదే ఏడాది బెజోస్ తన భార్య మెకంజీ స్కాట్‌తో ఉన్న 25 ఏళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ విడాకులు తీసుకున్నారు. మెకంజీతో ఆయనకు నలుగురు సంతానం ఉన్నారు. ఈ విడాకుల ప్రక్రియ పూర్తయ్యేవరకు లారెన్, బెజోస్.. తమ మధ్య బంధాన్ని బయటకు అధికారికంగా వెల్లడించలేదు. మరోవైపు, లారెన్‌కు గతంలో పాట్రిక్ వైట్‌సెల్ అనే వ్యక్తితో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. మాజీ ఎన్‌ఎఫ్‌ఎల్ ఆటగాడు టోనీ గోంజలెజ్‌తోనూ ఆమె ఓ కుమారుడికి జన్మనిచ్చారు.

# అమెరికాది దుందుడుకు చర్య

## ఉషా వాన్స్ పర్యటనపై గ్రీన్‌ల్యాండ్ ప్రధాని

**అమెరికా అధ్యక్ష కార్యవర్గంలోని కీలక అధికారులు, సెకండ్ లేడీ ఉషా వాన్స్ తమ దేశంలో అనధికారిక పర్యటనకు రానుండటాన్ని గ్రీన్‌ల్యాండ్ తప్పు పట్టింది. దానిని ఓ దుందుడుకు చర్యగా అభివర్ణించింది. ఈమేరకు ప్రధాని మూట్ బి ఎగీడ్ ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ పర్యటనపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తంచేశారు. "అమెరికా భద్రతా సలహాదారు గ్రీన్‌ల్యాండ్‌లో ఏం చేస్తున్నారు. మాపై శక్తి ప్రదర్శనకే ఆయన వస్తున్నారు. ఆ పర్యటనతో ట్రంప్ ప్రణాళికలపై అమెరికన్లకు నమ్మకం పెరుగుతుంది" అని వ్యాఖ్యానించారు.**



మరోవైపు ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన నేత ఫ్రెడ్రిక్ నీల్సన్ మాట్లాడుతూ తమ దేశమంటే చిన్నచూపును అమెరికన్ల పర్యటన తెలియజేస్తోందన్నారు. ఇక డెన్మార్క్ ప్రధాని ఫ్రెడ్రిక్సన్ ఓ వార్తా సంస్థకు తన స్పందన తెలియజేశారు. అమెరికా ప్రతినిధి బృందం పర్యటనను కొంత తీవ్రంగానే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రీన్‌ల్యాండ్‌లో జరిగే సంప్రదాయ డాగ్‌స్లెడ్ రేస్‌ను వీక్షించేందుకు ఉషావాన్స్ పర్యటించనున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అంతేకాదు.. ఉషతోపాటు ఆమె కుమారుడు, అమెరికా ప్రతినిధుల బృందం ఉంటుందని పేర్కొంది. గ్రీన్‌ల్యాండ్ సంప్రదాయాలను ఆమె తెలుసుకొంటారని వెల్లడించింది.

1953 వరకు డెన్మార్క్ గ్రీన్‌ల్యాండ్ కాలనీగానే కొనసాగింది. ఆ తర్వాత దానికి స్వయంపాలనకు సంబంధించిన అవకాశాలు వచ్చాయి. 2009లో తమ భూభాగంపై ఖనిజాలు, శాంతిభద్రతలు, కోర్టులు-చట్టాలపై అధికారాలు సంక్రమించాయి. ఇప్పటికే డెన్మార్క్ చేతిలో భద్రత, విదేశాంగ విధానం, ద్రవ్య పరపతి విధానం ఉన్నాయి.

### డాల్ఫిన్లు వచ్చింది అందుకే..!

ట్రంప్ కార్యవర్గం గ్రీన్‌ల్యాండ్‌పై దృష్టిపెట్టడానికి పలు కారణాలున్నాయి. రెండో ప్రపంచ యుద్ధకాలం నుంచే అక్కడ అమెరికా వైమానిక స్థావరం ఉంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో సోవియట్ నుంచి, తరవాత ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా నుంచి ముప్పును ఎదుర్కోవడానికి నాటో సైనిక కూటమి తరఫున అమెరికా ఆ స్థావరాన్ని నిర్వహిస్తోంది. గ్రీన్‌లాండ్, కెనడా, అలాస్కా, నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, డెన్మార్క్, రష్యాలు అతిశీతల ఆర్కిటిక్ మహాసముద్ర ప్రాంతంలో ఉన్నాయి. ఇప్పుడు వేసవిలో ఆర్కిటిక్ మహాసముద్ర మంచు దశాబ్దానికి 12.2శాతం చొప్పున కరిగిపోతోంది. మంచు లేని ఆర్కిటిక్ ప్రాంతంలో రవాణా నౌకల సంచారం పెరిగిపోతుంది. అక్కడి అపార చమురు, గ్యాస్ నిక్షేపాలు, అరుదైన లోహాలను తవ్వితీయడానికి పోటీ ముమ్మరమవుతుంది. భూగోళంపై అరుదైన లోహ నిక్షేపాల్లో 25శాతం గ్రీన్‌లాండ్‌లో పోగుపడ్డాయి. ఆర్కిటిక్ మంచు కరిగి ఉత్తర సముద్రమార్గం అందుబాటులోకి వస్తే చైనా, జపాన్‌ల నుంచి సరకులను ఆ మార్గంలోనే అమెరికా, ఐరోపాలకు పంపవచ్చు.

# ట్రంప్ మాజీ కోడలితో టైగర్‌వుడ్స్ ప్రేమాయణం

లాస్ ఏంజిల్స్:

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాజీ కోడలితో తాను రిలేషన్‌లో ఉన్నానని గోల్ఫ్ సూపర్‌స్టార్ టైగర్ వుడ్స్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. వెనెసాతో తాను డేటింగ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. "నీ ప్రేమలో ఉంటే గాల్లో తేలినట్లుంది.. నువ్వు నా పక్కన ఉంటే జీవితం మరింత అద్భుతంగా ఉంటుంది" అని రాసుకొచ్చారు. ఆమెతో కలిసి దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ విషయంలో తమ వ్యక్తిగత గోప్యతను గౌరవించినందుకు సన్నిహితులకు కృతజ్ఞతలు తెలిపారు. వెనెసా సైతం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో టైగర్ వుడ్స్‌తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ తమ బంధాన్ని ధ్రువీకరించారు.**





### వెనిస్‌లో జెఫ్ బెజోస్ పెళ్లి వేడుక!

ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్‌కు ఆమె మాజీ భార్య కావడంతో ఈ పోస్ట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ట్రంప్ జూనియర్ 2005లో వెనెసాను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో 13 ఏళ్ల తమ వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ 2018లో విడాకులు తీసుకున్నారు. వీరిద్దరికీ ఐదుగురు సంతానం. అనంతరం ట్రంప్ జూనియర్‌కు 2020లో ఫాక్స్‌న్యూస్ మాజీ హోస్ట్ కింబర్లీతో నిశ్చితార్థం జరిగింది. ఇదిలాఉండగా.. డొనాల్డ్ ట్రంప్ జూనియర్ మరో అమ్మాయితో డేటింగ్‌లో ఉన్నట్లు తాజాగా వార్తలు వస్తున్నాయి. ఆయన ఓ అమ్మాయి చేయి పట్టుకొని నడుస్తున్న దృశ్యాలు అంతర్జాతీయ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో కింబర్లీతో ఆయన నిశ్చితార్థాన్ని రద్దు చేసుకున్నారనే ప్రచారం జరుగుతోంది.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
మంగళవారం 25 మార్చి 2025

# కలెక్టరేట్‌ను ముట్టడించిన ఆక్వా రైతులు..

## అమలాపురంలో నిరసన ర్యాలీ చేపట్టిన అక్వా రైతులు...... కలెక్టర్ కు వినతిపత్రం.....


**అమలాపురం, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సోమవారం ఆక్వా రైతులు నిరసన ర్యాలీ చేపట్టి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అమలాపురం పట్టణం క్షత్రియ కళ్యాణ మండపంలో జిల్లా వ్యాప్తంగా






ఉన్న ఆక్వా రైతులు సమావేశం అయ్యారు. అనంతరం క్షత్రియ కళ్యాణ మండపం నుండి అమలాపురం కలెక్టరేట్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించి ఆక్వా రైతుల సమస్యలపై కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం అక్రమ విద్యుత్ వసూళ్లను వెంటనే ఆపాలని , ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా ఆక్వా రైతు నాయకులు మాట్లాడుతూ ఆక్వా ఎక్స్పోర్టర్స్ నియంతృత్వ ధోరణి నశించాలని, రొయ్యలకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... రొయ్యల మేత తయారీకి వాడే ముడు సరుకుల రేట్లు తగ్గినప్పటికీ రొయ్యల మేతల ధరలు తగ్గించలేదని వాపోయారు...తక్కువ లోడు విద్యుత్తు వల్ల ఆక్వా రంగం నష్టాలకు విద్యుత్ శాఖ కారణంగా నిలుస్తుందన్నారు... తక్షణమే నాణ్యమైన విద్యుత్తు అందించాలని ఆక్వా రైతు నాయకులు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఆక్వా రైతులు యాళ్ళ వెంకటానందం. త్సవటపల్లి నాగభూషణం. వేగిరాజు వెంకటరాజు.రుద్రరాజు నాని రాజు. త్సవటపల్లి శ్రీను. గుమ్మల్ల సురేష్. సత్తి శ్రీను, తోట లోకేష్ శంకర్ అధిక సంఖ్యలో ఆక్వా రైతులు పాల్గొన్నారు.





## నానీ కపోతాలు కవితా సంపుటి ఆవిష్కరణ

**కాట్రేనికోన మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కాట్రేనికోనకు చెందిన కవి, ఉపాధ్యాయుడు చింతా రాంబాబు స్వీయ రచన "నానీ కపోతాలు" అనే నానీల సంపుటిని తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, ప్రముఖ కవి, నానీల ప్రక్రియ సృష్టికర్త డా. యన్. గోపి చేతుల మీదుగా ఆయన స్వగృహం రామంతపూర్, హైదరాబాద్‌లో ఆవిష్కరించటం జరిగింది. నానీల నాన్న డా. యన్. గోపి రచయితను శాలువాతో సత్కరించటం జరిగింది . ఈ కార్యక్రమంలో కవి, కుడికాల వంశీధర్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) కూడా పాల్గొనటం జరిగింది. ఉపాధ్యాయుడిగా, కవిగా రాణిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న చింతా రాంబాబును పలువురు అభినందించారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ప్రభుత్వ ఎక్స్ గ్రేషియా చెక్కును అందించిన ఎమ్మెల్యే.




**రావులపాలెం మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తన విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గోపాలపురం ఫీల్డ్ అసిస్టెంట్ డొల్లా మోహన్ కుటుంబానికి ప్రభుత్వం అందజేసే ఎక్స్ గ్రేషియా అయిదు లక్షల రూపాయల చెక్కును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం వాడపాలెం కార్యాలయం వద్ద అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కాస సాగర్, మైగపుల గురవయ్య నాయుడు, తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారా సంస్థ ఆధ్వర్యంలో వరద సహాయక కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు.




**రావులపాలెం మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ ఎవేకింగ్ (పారా) సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన వరద సహాయక కిట్లను వరద ప్రభావిత ప్రాంతాల సచివాలయాలకు కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. వరద ముంపు సమయంలో అత్యవసర పరిస్థితులలో ఈ కిట్ల ద్వారా సహాయక చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ కిట్లను వినియోగించుకునేలా ఏర్పాటు చేసిన పారా సంస్థను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, ధరణాల రామకృష్ణ, మైగపుల గురవయ్య, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్టీసీ నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు.




**రావులపాలెం మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రావులపాలెం బస్ డిపోకు నూతనంగా సమకూర్చిన రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సులను సాలూరు, భద్రాచలం రూటుకు కేటాయించారని తెలిపారు. అలాగే త్వరలో రెండు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సులు కూడా అందుబాటు లోకి రానున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, మైగపుల గురవయ్య నాయుడు, నందం సత్యనారాయణ, ధరణాల రామకృష్ణ, కోట వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాడపాలెం గ్రామ దేవత మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు.



**కొత్తపేట, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కొత్తపేట మండలం వాడపాలెంలో కొలువై ఉన్న గ్రామ దేవత మారెమ్మ అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో త్సమా బాబు, బండారు బుల్లితాత, గణిశెట్టి పుల్లయ్యనాయుడు, బండారు వీరరాఘవులు, బండారు రాజేష్, చిక్కట్ల అబ్బు, బండారు మధు, బండారు శివరామకృష్ణ, మహిపాల అయ్యప్ప, వరగానా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ.. మహిళ మృతి

**అంబాజీపేట మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామ పరిధిలోని చినలంకలో గుర్తుతెలియని వాహనం ఢీకొని సోమవారం ఉదయం మతి భ్రమించిన మహిళ మృతి చెందింది. ఆమె వయసు 35 ఏళ్లు ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదం తెల్లవారుజామున జరిగి ఉంటుందని చెబుతున్నారు. ప్రధాన రోడ్డుపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు అంబాజీపేట పోలీసులకు సమాచారం అందించారు. నాలుగు రోజుల నుంచి అంబాజీపేట పరిసర ప్రాంతాల్లో ఆమె పేర్కొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ కేబినెట్ ఆమోదంపై అంబాజీపేటలో నిరసన....

**అంబాజీపేట మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఎస్సీ వర్గీకరణ కేబినెట్ ఆమోదంపై అంబాజీపేటలో నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అంబాజీపేట మండల మాలమహానాడు అధ్యక్షులు నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అంబాజీపేట బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి నేరుగా స్థానిక ఎంపీడీవో ఆఫీస్ లో జరిగిన గ్రీవెన్స్ లో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను కేబినెట్ ఆమోదించడం టిడిపి ప్రభుత్వానికి తగదని ఇది మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కుల గణన జరగకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్ర అని వర్గీకరణ ఆపే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికురు సర్పంచ్ జల్లి బాలరాజు,నెల్లి వెంకటరమణ, మైలే ఆనందరావు,గోసంగి సత్యనారాయణ, ముత్తాబత్తుల ప్రశాంత్,బీర సురేష్,గోసంగి కుమారస్వామి,జయబాబు, కోట విజయరాజు,చింతపల్లి వెంకటేశ్వరావు,కోట బాలకృష్ణ, కుసుమే శ్రీను,కోట గోపి, నక్కా భాస్కర్, సిద్ధాబత్తుల శీను,గోగు మురళి,కుసుమే రమేష్,సరళ దుర్గపండు,వెన్నపు రాంబాబు, అంబటి శ్రీనివాస్,పులిదిండి పండు, మట్టా వెంకటేశ్వరరావు,కుసుమే శ్రీనివాస్,కుసుమే ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులకు ఆటంకాలు కల్పిస్తే సహించలేదు

## రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

**కడియం, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అభివృద్ధి పనులకు ఎవరు ఆటంకాలు కల్పించిన సహించలేదని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి హెచ్చరించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ దుళ్ల గ్రామంలో రక్షిత మంచినీటి పథకం నిర్మాణం చేపడితే ఆ ప్రభుత్వం భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించిన వారిపై నాన్ బెయిల్ బుల్ క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా సిఐ సెక్షన్లు తగ్గించి రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులను అడ్డుకునే వారు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్నారు. నియోజవర్గాన్ని ఆదర్శంగా అంతంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. తన రాజకీయ అనుభవం తో ఎక్కడ ఏ అభివృద్ధి పనులకు ఎంత నిధులు కావాలో వాటిని సమకూర్చుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన కడియం కు విద్యుత్తు సబ్ స్టేషన్ మంజూరు అయిందని త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా రానున్న పుష్కరాల నేపథ్యంలో కడియం హైస్కూల్ రోడ్డు వెడల్పు చేయడానికి అన్ని చర్యలు తిసుకున్నామబ్బారు. ఇప్పటికే నియోజకవర్గం రోడ్లను చాలా వరకు మెరుగుపరచమని మిగిలిన పనులు కూడా మంజూరైనట్లు వివరించారు. మండల పరిషత్తు నిధుల నుంచి పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. శాఖల వారీగా ఈ సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కె. రమేష్, రాష్ట్ర పర్యాటక శాఖ సభ్యులు వాసిరెడ్డి రాంబాబు,మండల పరిషత్ ఉపాధ్యక్షులు కలిదిండి విశాలక్ష్మి గోవిందు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా కాకినాడ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో నిర్వహించిన అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జేడీప్ జంక్షన్ మీదుగా జ్యోతిబాపూలే విగ్రహం వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ టిబిని అంతం చేయగలం అన్న నినాదంతో ఈ నెల ఈ రోజు ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా టిబి వ్యాధిపై అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నమని చెప్పారు. 2025 నాటికి టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో పనిచేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. జిల్లాలో టిబి వ్యాధి నిర్మూలకు వివిధ చర్యలను చేపట్టామనన్నారు. క్షయ అన్నది అంటువ్యాధి అని, అనుమానిత లక్షణాలు ఉన్నవారు వెంటనే ఖల్లె పరీక్ష చేసుకొని వ్యాధిని నిర్ధారించుకోవాలని సూచించారు. రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, కఫంలో రక్తపు జీరలు, రాత్రిపూట చెమట పట్టడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసటగా ఉండటం, మెడవద్ద వాపు తదితర లక్షణాలు ఉంటే టిబి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డిసెంబరు 7న ప్రారంభించిన 100 రోజుల టిబి కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, నిర్ధారణా కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని, టిబి వ్యాధి సోకేందుకు ఎక్కువగా అవకాశం ఉన్న 60 ఏళ్లు దాటిన వారిని గుర్తించి, వారికి బిసిజి టీకాలను వేయడం జరుగుతుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.నరసింహ నాయక్ మాట్లాడుతూ, టిబి రోగులు వ్యాధినుంచి వేగంగా బయటపడాలంటే వ్యక్తిగత కృషితోపాటు, సామాజికంగా నైతిక సహకారం కూడా అవసరం అన్నారు. వైద్యులు సూచించిన మేరకు మందులు వాడుతూ, తగిన జాగ్రత్తలను తీసుకొంటే ఆరు నెలల్లోనే టిబిని నయం చేయవచ్చునని చెప్పారు. టిబి వ్యాధుగ్రస్తులకు పోషకాహారం, ఇతర సహాయ సహకారాలను అందించేందుకు నిక్షయ మిత్రలు కృషి చేయాలని కోరారు. ఒక్కో వ్యాధిగ్రస్తుడికి నెలకు రూ.700 ఇవ్వడం ద్వారా నిక్షయ మిత్రలుగా మారవచ్చునని చెప్పారు. ఎన్‌పిఐ కార్యక్రమంలో భాగంగా క్షయ రోగులకు రూ.1000 చొప్పున ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. టిబి వ్యాధిని నయం చేసేందుకు అవసరమైన అన్ని రకాల మందులు, ఆధునిక పరికరాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా టీవీ కంట్రోల్ అధికారి డా.ఆర్.రమేష్, డా.ప్రభకర్ వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీలో నిలిచిన గృహ నిర్మాణ ప్రాజెక్టులకు రూ.226.7 కోట్లు మంజూరు.

**.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.**



**ఏలూరు మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఏలూరు జిల్లాలో మధ్యతరగతి వర్గాల గృహాల కోసం ప్రత్యేక విండో కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన నిధులు, వారికి అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. మధ్యతరగతి గృహాల కోసం ప్రత్యేక విండో ద్వారా నిధులు సమకూర్చబడిన ప్రాజెక్ట్‌ల కింద 50 వేల గృహాలు పూర్తయ్యాయని, 2025 ఫిబ్రవరి 28 నాటికి 40 వేల అదనపు యూనిట్లను పూర్తి చేయడానికి ఫండ్ సదుపాయం కల్పిస్తోందని కేంద్ర మంత్రి బదులిచ్చారు. వివిధ రాష్ట్రాలలో నిలిచిపోయిన గృహనిర్మాణ ప్రాజెక్టులను పునరుద్ధరించడంలో గణనీయమైన పురోగతి సాధించబడిందని, ఆంధ్రప్రదేశ్ లోని రెండు ప్రాజెక్టుల్లో 970 గృహాలకు రూ.226.7 కోట్లు మంజూరు చేయగా, 2025 మార్చి 7 నాటికి రూ.146.1 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. మధ్యతరగతి గృహాల కోసం ప్రత్యేక విండో (స్వామిహ్ ) ఫండ్ కింద ఆంధ్ర ప్రదేశ్‌లోని కాజా, వైజాగ్, ఏలూరు ప్రాంతాలల్లో నిలిచిపోయిన గృహ నిర్మాణ ప్రాజెక్టులకు ఎలాంటి నిధులు కేటాయించలేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. మధ్యతరగతి గృహాల కోసం ప్రత్యేక విండో (స్వామిహ్ ) ఫండ్ పై అవగాహన కల్పించడానికి కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా, నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, రాయల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ చార్టర్డ్ సర్వేయర్స్ వంటి సంస్థలు నిర్వహించే వివిధ సదస్సుల్లో, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన



**ఏలూరు మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు. ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ ఆదేశాల మేరకు సోమవారం కలపర్రు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీ అధికారులు ద్విచక్ర వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ను ధరించి ద్విచక్ర వాహన నడపడం వలన ఉపయోగాలను మరియు డ్రైవింగ్ లైసెన్స్ ప్రయోజనాలను తెలియచేశారు. వాహన భీమా ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్, మద్యం సేవించి, చరవాణి మాట్లాడుతూ, అతివేగముతో మరియు నిర్లక్ష్యముగా వాహనాన్ని నడపవద్దని వాహన తనిఖీ అధికారి రమేష్ బాబు వాహనచోదకులకు సూచించారు, అటువంటి వారిపై భారీ జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. మోటారు సైకిల్ మరియు స్కూటర్లను నడిపే వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, లేనిఎడల వేయి రూపాయల జరిమాన విధించడముతో పాటుగా డ్రైవింగ్ లైసెన్సు ను 3 నెలలు సస్పెండ్ చేస్తామన్నారు. రహదారి ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులే అధికశాతం మరణిస్తున్నారని, హెల్మెట్ ను ధరించడం ద్వారా ప్రాణం నష్టం జరగకుండా నివారించగలుగుతామని ఆయన అన్నారు. రహదారి భద్రతా నియమాలను ప్రతిఒక్కరు విధిగా పాటించిన నాడే మరణాలను

## అసంఘటిత కార్మికుల సంక్షేమానికి పెద్ద ఎత్తున పథకాల అమలు.

**ఏపీలో 83,29,407 మంది అసంఘటిత కార్మికులు**
**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.**

**ఏలూరు మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే సోమవారం సమాధానం ఇచ్చారు. కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ %వంష్ట్రతీఖఎ.శ్రశీజ.ఱఅ% పోర్టల్ ను 2021 ఆగస్టు 26న ప్రారంభించి, అసంఘటిత కార్మికుల సమగ్ర వివరాలను ఆధార్ తో అనుసంధానం చేసిందని, అసంఘటిత కార్మికులకు స్వీయ అనుమతితో యూనివర్సల్ అకౌంట్ నంబర్ రిజిస్టర్ చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు కేంద్ర మంత్రి బదిలిచ్చారు. 2025 మార్చి3 నాటికి ఆంధ్రప్రదేశ్ లో 83,29,407 మంది, దేశవ్యాప్తంగా 30.71 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం ఆయుష్మాన్ భారత్ - ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్-ధన్, బీడీ, సినీ, నాన్ కోల్ గనుల కార్మికుల సంక్షేమం, ఆరోగ్య సంరక్షణకు ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఒక దేశం-ఒక రేషన్ కార్డు పథకం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,మహాత్మా గాంధీ బుంకర్ బీమా యోజన, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన, పీఎం స్వనిధి, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం నిర్దిష్ట పథకాలను అమలు చేస్తున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. అసంఘటిత కార్మికులకు అవగాహన కల్పించడానికి కాలానుగుణ సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం, స్టేట్ కామన్ సర్వీసెస్ సెంటర్ అధిపతులతో నిరంతర సమావేశాలు, అవగాహన శిబిరాలను నిర్వహించడం, నమోదును సులభతరం చేస్తున్నట్లు కేంద్రమంత్రి స్పష్టం చేశారు.



# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రామచంద్రపురంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్...**
**పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ....**

**రామచంద్రపురం మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో మండపేట నారాయణరెడ్డి పివిఆర్ ఆసుపత్రి సౌజన్యంతో రామచంద్రపురంలోని కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మంత్రి సుభాష్ స్వయంగా బీపీ, ఈసీజీ, టు డి ఎకో పరీక్షలు చేయించుకుని ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన వైద్యులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మాధురి, బుంగ చిట్టిబాబు, మెడికల్ టీంను ప్రత్యేకంగా అభినందించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని మండపేట నారాయణరెడ్డి ఎం వి ఆర్ హాస్పిటల్ కోరగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారని తెలిపారు. కోవిడ్ మహమ్మారి తర్వాత ప్రజల్లో ఎక్కువ ఆందోళన, మానసిక ఒత్తిళ్లు పెరుగాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్, గర్భిణీ స్త్రీలకు, గొంతులో కాయలు, ఎముకలు, గుండె సమస్యలు, స్త్రీల సమస్యలుకు సంబంధించి వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అవసరమైన పలువురికి గుండెకు సంబంధించిన టు డి ఎకో (రూ. 2500/- విలువచేసే) గుండె స్కానింగ్ ను కూడా ఉచితంగా చేయడం అభినందనీయమన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి మండపేట కెవిఆర్ హాస్పిటల్లో ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తారని మంత్రి సుభాష్ వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రామచంద్రపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని వైద్య సేవలు, ఉచితంగా మందులు పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మాధురి,బుంగ చిట్టిబాబు, కె.వి.ఆర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. రామచంద్రపురం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్య బృందాన్ని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు.



# మెగా జాబ్ మేళాకు పోటెత్తిన యువత





**కాకినాడ మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ముఖ్యమంత్రి చంద్రబాబు యువత ముఖ్యంగా మహిళలకు ఇంటి వద్ద కూర్చుని ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా మొట్టమొదటిగా కాకినాడ జిల్లాలో ఈ అవకాశం కలిగింది. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లోని వికాస ద్వారా 350 వర్క్ ఫ్రం హెూం ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు .నెలకు రూ 18 వేల వేతనంతో ఈ ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ ఉద్యోగాలు చేసేందుకు అవసరమయ్యే లాప్ టాప్, సాఫ్ట్వేర్ కూడా సంస్థ సమకూరుస్తుంది. కాగా మూడువేల మంది పైగా నిరుద్యోగులు ఈ ఇంటర్వ్యూకు తరలివచ్చారు .జిల్లా కలెక్టర్ షామ్మోహన్ ఇంటర్వ్యూల తీరును పరిశీలించారు. వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పూర్తి పారదర్శకంగా ,అర్హత ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తొలి విడతగా 350 ఉద్యోగాలు కల్పించేందుకు గూగుల్ నుంచి కాంటాక్ట్ తీసుకున్న సంస్థతో ఒప్పందం కుదిర్చారని ఆయన వెల్లడించారు. వేల సంఖ్యలో యువత తరలిరావడంతో కలెక్టరేట్ కిటకిటలాడింది.

## మాట నిలబెట్టుకున్న మంత్రి సుభాష్

**పేద దివ్యాంగురాలికి ఉద్యోగ నియామకం**





**రామచంద్రపురం మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో ఒక దివ్యంగురాలకి ఉద్యోగ అవకాశం దక్కింది. రామచంద్రపురంకు చెందిన నిరుపేద దివ్యాంగురాలు అక్కిరెడ్డి యువజ్యోతి చదువుకొని ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేద కుటుంబానికి చెంది, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనకు ఉపాధి అవకాశం కల్పించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఇటీవల కలిసి అభ్యర్థించింది. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ తప్పకుండా సహాయం చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. రామచంద్రపురం మున్సిపాలిటీలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా (అవుట్సోర్సింగ్ విధానంలో)ఉద్యోగం కల్పించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనకు ఉద్యోగ అవకాశం కల్పించిన మంత్రి సుభాష్ ను, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అక్కిరెడ్డి యువజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగులు, దివ్యాంగులు, ప్రజల పట్ల మంత్రి సుభాష్ చూపిస్తున్న మానవత్వం, సేవాగుణం పట్ల రామచంద్రపురం నియోజకవరఓగం ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

## టిట్కో అపార్ట్మెంట్లో మున్సిపల్ కార్యాలయం

**మున్సిపల్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ...**

**మండపేట, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



మండపేట పట్టణంలో గొల్లపుంత కాలనీలో నిర్మించిన 6128 టిడ్కో అపార్ట్మెంట్ లకు గాను 2565 మందికి ప్లాట్లు అప్పగించటం జరిగిందని, ఇంకనూ 3563 మందికి ప్లాట్లు అప్పగించాల్సి ఉండగా 95 శాతం పనులు పూర్తిఅయినప్పటికీ మిగిలిన పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించటంలో టిడ్కో మరియు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. దీనికారణంగా అక్కడ మిగిలిన పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు ప్లాట్లు అప్పగించేంత వరకూ మున్సిపల్ కార్యాలయాన్ని టిడ్కో అపార్ట్మెంట్స్ వద్దకు మార్చాలని మున్సిపల్ కమీషనర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి ఏప్రియల్ 1వ తారీఖు నుండి మున్సిపల్ సేవలు కొరకు టిడ్కో అపార్ట్మెంట్స్ నందు ఏర్పాటుచేయు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే వేగుళ్ల తెలియజేశారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఉగాది రోజున లబ్ధిదారుల చేతికి తాళాలు : మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మచిలీపట్నం నగర పరిధిలోని 432 మంది టిడ్కో గృహాల లబ్ధిదారులకు ఉగాది రోజున వారి చేతికి తాళాలు అందిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం మంత్రి మచిలీపట్నం నగర పరిధిలోని గోసంఘంలోని టిడ్కో గృహ సముదాయాలను సందర్శించారు. గోసంఘం టిడ్కో గృహ సముదాయాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 2014-19 టిడిపి ప్రభుత్వం హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో తీవ్రమైన కృషిచేసి జిల్లాలో టిడ్కో గృహాలను నిర్మించామన్నారు. ఈ నిర్మాణంలో ఎక్కడా కూడా ఇటుకరాయి వాడకుండా నిర్మాణం మొత్తం కేవలం కాంక్రీట్ పోతతోనే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, పటిష్టమైన పునాదితో నిర్మించామని తెలిపారు. 2019లో మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో దాదాపు 6,400 గృహాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి అనుమతులు పొందామని, అయితే ఆనాడు 4,176 గృహాలకు పునాదులు వేసినప్పటికీ కొన్ని సమస్యల వల్ల 2,304 గృహాలను పూర్తి చేయగలిగామని, త్వరలో మిగిలిన వాటిని కూడా పూర్తిచేసి అర్హులైన వారికి అందిస్తామన్నారు. గోసంఘం టిడ్కో గృహ సముదాయాలలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, ఇతర మౌలిక వసతులను కల్పించామని, త్వరలో ఇక్కడ అంగన్వాడి కేంద్రం, పట్టణ ప్రాథమిక కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇల్లు నిమిత్తం నగదు చెల్లించిన లబ్ధిదారులకు ఇల్లు పొందకపోయి ఉంటే వారందరికీ తిరిగి డబ్బులు చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి డబ్బులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా జిల్లాలోని క్రీడాకారులందరికీ ఉపయోగపడే విధంగా అథ్లెటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, ఇతర క్రీడల కోర్టుల్ల నిర్మాణానికి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. గ్రహ సముదాయాల వద్ద మొక్కలను నాటి కాలనీలో పచ్చదనానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా కాలనీలోని ప్రజలు సైతం సొసైటీలుగా ఏర్పడి కాలనీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో గృహాల ప్రాజెక్ట్ ఆఫీసర్ బి చిన్నోడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపిచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, రామారావు, సుబ్రహ్మణ్యం, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే విరమించుకోవాలి..

### -మోరంపూడి జంక్షన్‌లో పోరాట సమితి భారీ ర్యాలీ



**రాజమహేంద్రవరం, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాజ్యాంగ విరుద్ధంగా, సహజ సూత్రాలకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించడం పట్ల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. ఆ బిల్లును ప్రభుత్వం విరమించుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసారు. ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి రాజమహేంద్రవరం రూరల్ నాయకులు సుందరపల్లి అనిల్, చీరా రాజు, ఆరే చిన్ని ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ స్థానిక మోరంపూడి జంక్షన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మోరంపూడి జంక్షన్‌లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పోరాట సమితి నాయకులు ఇసకపట్ల రాంబాబు, పరమట గణేశ్వరరావు, చీరా రాజు, వెలుగొండ లక్ష్మి (చెల్లాయమ్మ) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును విరమించుకోకపోతే తీవ్రమైన ప్రతిఘటన ఎదురవుతుందని హెచ్చరించారు. చంద్రబాబు మాల, మాదిగల మధ్య వర్గీకరణ పేరుతో చిచ్చుపెట్టి రాజ్యాధికారం సాధించకుండా కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోకి ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడం చట్టవిరుద్ధమని వ్యాఖ్యానించారు. చంద్రబాబు వర్గీకరణ పేరుతో రాజకీయ పబ్బం గడుపుకుంటూ మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏకపక్షంగా వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా ఎస్సీ వర్గీకరణ చేయడం లేదని, దీనిపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బీజేపీని ప్రశ్నించగలరా అని నిలదీసారు. ముందుగా కులగణన చేసిన తరువాతనే వర్గీకరణ జోలికి వెళ్లాల్సి ఉంటుందన్నారు. మందకృష్ణ మాదిగ చెప్పిన కాకిలెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయడాన్ని తాము అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. ఈ పోరాటం చంద్రబాబు ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు కొనసాగుతుందని హెచ్చరించారు. మాలల విశ్వరూపం చూపి చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోరాట సమితి నాయకులు నక్కా వెంకట రత్నం రాజు,పట్నాల విజయకుమార్, యజ్జాల రాంబాబు,పాము బాబూరావు,కోనాల లాజర్,దాకే శ్రీను,మట్టా దుర్గారావు,వుల్లంగి సుబ్బారావు,మల్లవరపు అన్వేష్, కొల్లి రాక్,గొల్లపల్లి అభి,నక్కా లక్ష్మణరావు,దండంగి ప్రభు,మద్దా దుర్గారావు,పరిమళ బాబీ,మద్దాల వెంకటేశ్వరరావు,ముత్యాల దుర్గారావు,పుల్లయ్య, ఆర్.యేసురత్నం,కోరుకొండ చిరంజీవి,ఎల్వి ప్రసాద్,జంగా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

**ఆత్రేయపురం మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



భర్త, అత్త మామలు, ఆడపడుచులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఒక మహిళ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆత్రేయపురం మండలం, ఉచ్చిలి గ్రామానికి చెందిన తీపర్తి భవానికి, తీపర్రు గ్రామానికి చెందిన తీపర్తి సత్యనారాయణతో 2018 సంవత్సరంలో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.రెండు లక్షల కట్నం, రూ.50,000 ఆడపడుచు కట్నంగా సత్యనారాయణకు ఇచ్చారు. వీరికి ఒక కుమార్తె సంతానం. సత్యనారాయణ పెయింటింగ్ పని చేసుకుని జీవిస్తాడు. కొన్ని రోజులు వీరి కాపురం సజావుగా సాగినా ఇటీవల మద్యానికి బానిసైన సత్యనారాయణ భార్యను అదనపు కట్నం కొరకు వేధించసాగాడు. భర్తతో పాటు అత్తమామలు, ఆడపడుచులు చేస్తున్న వేధింపులు భరించలేక ఆమె ఆత్రేయపురం స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ భీమవరంలో ధర్నా

### ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి .. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రాజేష్



**భీమవరం, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ డిమాండ్ చేశారు. భీమవరం అంబేద్కర్ సెంటర్ లో సోమవారం దళిత జెఏసి, మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం కేబినెట్ లో తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని, వెంటనే ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని అన్నారు. జాతీయ అధ్యక్షులు చీకటిపల్లి మంగరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది ఏక పక్షంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇది సమంజసం కాదని, మాలలపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందని ఆయన ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు గుండె నగేష్ బాబు, దళిత జెఏసి నాయకులు గంటా సుందర్ కుమార్, కోనా జోసెఫ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వర్ధనపు మోషే, బిరుదుగడ్డ రమేష్ బాబు, కేసి రాజు, కన్ని జోగయ్య, విప్పర్తి ప్రభాకర్, బండారు బాల సుందరం, గుజ్జుల నీరిక్షన్, గొల్ల రాజ్ కుమార్, పెట్టెం శుభకర్, గాతల సందీప్, టిఈ ప్రశాంత్, గొల్లమందుల స్టాలిన్, మెరపాటి శరత్, రామకూరి ఆనంద్, అంబటి ఆనంద్ కుమార్, మద్దా జయ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు సర్వ మత సామరస్యానికి ప్రతీక.



**కాట్రేనికోన, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పవిత్ర రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో ప్రత్యేకమైనదని షేక్ వలియా బిలాల్ మస్జీద్ గౌరవ అధ్యక్షులు తెలిపారు. రంజాన్ మాసంలో అల్లాను ప్రార్థిస్తూ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని, మనిషి సత్ప్రవర్తనతో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని, సర్వమతాల సారాంశం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని షేక్ వలియా పేర్కొన్నారు. ఆదివారం ర్యాలి గ్రామంలో స్థానిక హైస్కూల్ సెంటర్ వద్ద గల మస్జీద్ నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మత సామరస్యానికి అద్దంపట్టేలా గ్రామంలో గల హిందూ, క్రైస్తవ సోదరులను ఆహ్వానించి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జమాత్ ఏ ఇస్లామి హింద్ సెక్రటరీ సమీర్, స్థానిక ముస్లిం పెద్దలు మహమ్మద్ షరీఫ్, బాబ్జి గౌస్, ఆదాము, తాసు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం పూర్తిగా పి జి ఆర్ ఎస్ అంశాలపై దృష్టి పెట్టండి : ఎంపిడిఓ కృష్ణమోహన్



**అల్లవరం, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ముఖ్యమంత్రి కార్యాలయం సూచనలు మేరకు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై అందరు అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని మండల అభివృద్ధి అధికారి కృష్ణమోహన్ అన్నారు. ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ సోమవారం ఫిర్యాదుల స్వీకరణ అవకాశం ఉంటే తక్షణ పరిష్కారం పెండింగ్ లో ఉన్నవాటికి సబబుగా ఉండి అర్జీదారు సంతృప్తి చెందేలా పరిష్కారాలు కనుగొవలన్నారు. ఇప్పటికే పరిష్కారం అయిన వాటి పై అర్జీ దారుల ఫీడ్ బ్యాక్ తీసుకోవడం వంటివి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎస్ వి నరసింహారావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఆంధ్ర నాట్యోత్సవం

### ఘనంగా నటరాజ రామకృష్ణ

### 102 వ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, మార్చి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నాట్యకళా పితామహుడు, పద్మశ్రీ నటరాజ రామకృష్ణ102 వ జయంతి నాట్యోత్సవంలో భాగంగా ప్రకాశ్ నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సప్పాయశోదా కృష్ణ శిష్య బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శన అలరించింది.20 మంది నర్తించారు.సప్పా వంశంలో నాలుగో తరం కళాకారిణులు చిరంజీవి సప్పా జయశివ దుర్గా జాహ్నవి,షణ్ముఖి వరప్రసాదిని బృందం నర్తించిన అంశాలు ఆకట్టుకున్నాయి.అనంతరం డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ నవ్యశ్రీ, దివ్యశ్రీ, శ్రీమతి లక్ష్మి సుందరి,గౌరీప్రియ, భాను దుర్గ,నయనిక,చంద్రకళ తదితర 25 మంది ఆలయ నృత్యంలోని పుష్పాంజలి, వినాయక స్తోత్రం, పంచముఖ లింగ,పంచభూత నర్తనాలు,శ్రీశైలశబ్దం,హాలాహలధారి వంటి పలు ప్రాచీన ఆలయ నృత్యాలు రసరమ్యంగా ప్రదర్శించారు.వారు నర్తించిన అంశాలు నాట్య పండితులు సప్పా దుర్గాప్రసాద్ పాండిత్యాన్ని ప్రస్ఫుటం చేశాయి.ఉదయంనుచి రాత్రివరకు సుమారు 100 మంది నృత్యాంజలిగా ఈ నృత్యంలో పాల్గొన్నారు.అతిధుల చేతుల మీదుగా అందరికీ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు.ముగింపు సభలో జక్కంపూడి విజయలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,సి.సి.సి.చానెల్ ఎం.డి.పంతం కొండలరావు,తుమ్మిడి రామ్ కుమార్, దాట్లవెంకటపతిరాజు, ,భాస్కరరామ్,పవనగిరి స్వామి,మంతెన కేశవరాజు,పి.వి.ఎస్.కృష్ణా రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు,చావలి రాజేశ్వరరావు, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు వి.వి.ఎస్. కృష్ణకుమార్, పి.బి.వి. సంజీవరావు,మల్లెమొగ్గల గోపాలరావు,డి.శ్రీనివాస్,భాస్కరమూర్తి,సప్పా దేవి తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ ఈసారైనా ఢిల్లీ క్యాపిటల్స్ కలిసి వస్తుందా?

## నేడు వైజాగ్ వేదికగా ఐపీఎల్ మ్యాచ్

### రాత్రి 7:30 గంటలకు ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మ్యాచ్

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024లో నాల్గవ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా అక్షర్ పటేల్ ముందుండి నడిపించనున్నాడు. అలాగే మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్‌కు రిషబ్ పంత్ నాయకత్వం వహిస్తున్నాడు. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. వైజాగ్ లోని వైఎస్ రాజశేఖర రెడ్డి స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా ఉండడంతో ఎక్కువ స్కోరింగ్‌కు చేసేందుకు అవకాశం ఉంటుంది. గత ఐపీఎల్ సీజన్‌లో ఈ మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్ 272 పరుగుల భారీ స్కోరు సాధించింది.**






ఈ మ్యాచ్‌ను అభిమానులు JioHotstar ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించవచ్చు. అలాగే, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా టీవీలో లైవ్ టెలికాస్ట్ అందుబాటులో ఉంటుంది. ఇక ఈ రెండు జట్ల మధ్య మొత్తం 5 మ్యాచ్లు జరగగా ఇందులో ఢిల్లీ క్యాపిటల్స్ 2 సార్లు విజయం సాధించగా., లక్నో సూపర్ జెయింట్స్ 3 సార్లు విజయం సాధించారు. ప్రస్తుతం, ఇది వరకు జట్టుతో పోలిస్తే లక్నో సూపర్ జెయింట్స్ జట్టు మరింత బలంగా కనిపిస్తోంది. LSG జట్టులో డేవిడ్ మిల్లర్, నికోలస్ పూరన్, రిషబ్ పంత్ వంటి హిట్టింగ్ ఆటగాళ్లు ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో ఐడెన్ మార్క్రామ్, షాబాజ్ అహ్మద్, ఆయుష్ బడోని వంటి బ్యాట్స్‌మెన్స్ ఉన్నారు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చూసినట్లైతే కెఎల్ రాహుల్, అక్షర్ పటేల్ వంటి ప్రధాన ఆటగాళ్లు ఉన్నారు. బౌలింగ్ విభాగంలో కుల్దీప్ యాదవ్, మిచెల్ స్టార్క్, ముఖేష్ కుమార్ వంటి అనుభవజ్ఞులైన బౌలర్లు కూడా ఉన్నారు. అయితే ఢిల్లీతో పోలిస్తే LSG జట్టు కాస్త బలంగా కనపడుతోంది. మరి ఈ సారైనా ఢిల్లీ క్యాపిటల్స్ కు కలిసి వస్తుందో లేదో. ఇక నేడు ఇరు జట్ల ఆడే ప్లేయింగ్ XIను ఈ విధంగా అంచనా వేయవచ్చు.

**ఢిల్లీ క్యాపిటల్స్ (DC) ప్లేయింగ్ XI:**

%అక్షర్ పటేల్ (కెప్టెన్), అభిషేక్ పోరెల్, కెఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ట్రిస్టన్ స్టబ్స్, మిచెల్ స్టార్క్, ముఖేష్ కుమార్, కుల్దీప్ యాదవ్, టి నటరాజన్, మోహిత్ శర్మ.

**LSG ప్లేయింగ్ XI:**

రిషబ్ పంత్ (కెప్టెన్ & వికెట్ కీపర్), అర్షిన్ కులకర్ణి, డేవిడ్ మిల్లర్, నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్, ఆయుష్ బడోని, అబ్దుల్ సమద్, రాజ్‌వర్ధన్ హంగర్గేకర్, షాబాజ్ అహ్మద్, రవి బిష్ణోయ్, షమర్ జోసెఫ్.

# మైదానంలోనే కుప్పకూలిన తమీమ్ ఇక్బాల్.. పరిస్థితి విషమం!




**బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ మైదానంలోనే కుప్పకూలాడు. సోమవారం సావర్‌లో జరిగిన ఢాకా ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) 2025లో ఆడుతున్న 36 ఏళ్ల ఇక్బాల్ గుండెపోటుకు గురయ్యాడు. సహచర ప్లేయర్స్, సిబ్బంది హుటాహుటిన అతడిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇక్బాల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్బాల్ గుండెపోటు వచ్చినట్లు బీసీబీ చీఫ్ ఫిజీషియన్ దేబాషిష్ చౌదరి ధృవీకరించారు.**

డీపీఎల్ 2025లో మహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్‌కు తమీమ్ ఇక్బాల్ నాయకత్వం వహిస్తున్నాడు. షైన్‌పుకూర్ క్రికెట్ క్లబ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ఇక్బాల్‌కు ఛాతీలో నొప్పిరావడంతో మైదానంలోనే కుప్పకూలాడు. మైదానంలో వైద్య సహాయం అందించిన తర్వాత హెలికాప్టర్‌లో ఢాకాకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే హెలిప్యాడ్ వద్దకు తీసుకెళుతున్న సమయంలో అతడికి ఛాతీలో నొప్పి ఎక్కువవడంతో.. వెంటనే ఫజిలతున్నేసా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఇక్బాల్‌కు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు.

'స్థానిక ఆసుపత్రిలో తమీమ్ ఇక్బాల్‌కు ప్రాథమిక పరీక్షలు జరిగాయి. గుండె సమస్యలు ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. ఇక్బాల్‌ను ఢాకాకు తరలించడానికి ప్రయత్నాలు జరిగాయి కానీ.. హెలిప్యాడ్‌కు తీసుకెళ్లే మార్గంలో అతనికి తీవ్రమైన ఛాతీ నొప్పి వచ్చింది. వెంటనే వెనక్కి తీసుకువచ్చాము. తీవ్రమైన గుండెపోటు అని వైద్య నివేదికలు నిర్ధారించాయి' అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ ఫిజీషియన్ డాక్టర్ దేబాషిష్ చౌదరి తెలిపారు. జనవరిలో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తమీమ్.. స్థానిక మ్యాచ్‌లు ఆడుతూ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు.

# సీఎస్‌కే చీటింగ్ చేసి గెలిచిందా?

## బయటికొచ్చిన సంచలన వీడియో

**చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించిన విషయం తెలిసిందే. తొలుత ముంబైని కేవలం 155 పరుగులకే కట్టడి చేసిన సీఎస్‌కే ఆ తర్వాత 156 టార్గెట్‌ను అలవోకగా ఛేదించింది. ఈ విజయంతో ఐపీఎల్ 2025 సీజన్‌ను చాలా గ్రాండ్‌గా మొదలుపెట్టింది. అయితే ఈ మ్యాచ్ తర్వాత సీఎస్‌కే ఆటగాళ్లపై బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు వస్తున్నాయి. సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, బౌలర్ ఖలీల్ అహ్మద్ బాల్ ట్యాపరింగ్‌కు పాల్పడ్డారా? అనేది ఇప్పుడు సంచలనంగా మారింది.**




ఇప్పటికే మ్యాచ్ ఫిక్సింగ్ విషయంలో సీఎస్‌కేపై 2016, 2017లో రెండేళ్ల నిషేధం పడిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ ఆరోపణలతో మరోసారి సీఎస్‌కే వివాదంలో చిక్కుకుంది. ఈ ఆరోపణలను బలపరుస్తూ.. ఓ వీడియో కూడా వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో, %జూఖ% టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది, ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, పేసర్ ఖలీల్ అహ్మ ఏదో చేతుల్లోకి సీక్రెట్గా మారుస్తున్నట్లు కనిపించారు. ఆ వీడియోలో, ఖలీల్ అహ్మద్ తన ప్యాంటు జేబులోంచి ఏదో తీస్తున్నట్లు చూడవచ్చు.

అలాగే, రుతురాజ్ గైక్వాడ్ దానిని అతనికి ఇచ్చిన తర్వాత, అతను దానిని తన జేబులో ఉంచుకున్నాడు. ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన రహస్య సంభాషణకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. చాలామంది దీనిని బాల్ ట్యాంపరింగ్ అని ఆరోపిస్తున్నారు. మొత్తం మీద, మ్యాచ్ ఫిక్సింగ్ కారణంగా గతంలో 2 సంవత్సరాలు నిషేధించబడిన చెన్నై సూపర్ కింగ్స్ పై ఇప్పుడు సోషల్ మీడియాలో బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు వస్తున్నాయి, CSK ఫ్రాంచైజీ దీనిపై ఎలాంటి స్పష్టత ఇస్తుందో చూడాలి. క్రికెట్ అభిమానులు కూడా ఈ వీడియోపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

# హర్భజన్ సింగ్‌ను సస్పెండ్ చేయండి!

**రాజస్థాన్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి**

**19 ఎకానమీతో రన్స్ ఇచ్చిన జోఫ్రా ఆర్చర్**

**వివాదానికి దారితీసిన హర్భజన్ సింగ్ వ్యాఖ్యలు**



**ఐపీఎల్ 2025లో భాగంగా ఆదివారం ఉప్పల్ మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ 44 పరుగుల తేడాతో ఓడింది. రాయల్స్ ఓటమికి బౌలర్లే కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి బౌలర్ కూడా 10కి పైగా ఎకానమీతో పరుగులు సమర్పించుకున్నారు. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ అయితే ఏకంగా 19 ఎకానమీతో రన్స్ ఇచ్చాడు. తన 4 ఓవర్ల కోటాలో 76 రన్స్ ఇచ్చిన ఆర్చర్.. ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు. అయితే ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరించిన భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి.**

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లోని 18వ ఓవర్‌ను జోఫ్రా ఆర్చర్ వేయగా.. హిట్టర్ హెన్రిచ్ క్లాసెన్ వరుసగా బౌండరీలు బాదాడు. ఆ సమయంలో కామెంట్రీ చేస్తున్న హర్భజన్ సింగ్.. ఆర్చర్‌ను ఎద్దేవా చేశాడు. 'లండన్‌లో కాలీ ట్యాక్సీల మీటర్ల మాదిరిగానే ఆర్చర్ మీటర్ ఈ రోజు పరుగెడుతూనే ఉంది' అని వ్యాఖ్యానించాడు. కాలీ అంటే నలుపు రంగు. దాంతో భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. హర్భజన్ సింగ్ ఇలా మాట్లాడడం దారుణం, ఐపీఎల్ 2025 కామెంట్రీ ప్యానెల్ నుంచి హర్భజన్‌ను సస్పెండ్ చేయాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ గాయాల కారణంగా రెండేళ్లు ఐపీఎల్‌లో ఆడలేదు. భారీ అంచనాలతో ఐపీఎల్ 2025లో అడుగుపెట్టిన ఆర్చర్.. తొలి మ్యాచ్‌లోనే భారీగా పరుగులు సమర్పించుకుని చెత్త రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్‌గా రికార్డుల్లో నిలిచాడు. గతేడాది గుజరాత్ టైటాన్స్ బౌలర్ మోహిత్ శర్మ 73 రన్స్ ఇవ్వగా.. ఆర్చర్ 76 పరుగులతో రికార్డు బ్రేక్ చేశాడు.

# కోహ్లీతో తనకున్న బాండింగ్ గురించి చెప్పిన ధోని!






ధోని, కోహ్లీల మధ్య అద్భుతమైన స్నేహం గురించి ధోని తాజాగా వెల్లడించిన విషయాలు వైరల్‌గా మారాయి. కోహ్లీ ధోని కెప్టెన్సీలో రాటుదేలి, ధోని వారసుడిగా కెప్టెన్సీని చేపట్టాడు. ఇద్దరూ ఐపీఎల్‌లో కలిసి ఆడుతున్నప్పటికీ, వారు తరచుగా సంభాషిస్తారని ధోని తెలిపాడు. ఈ స్నేహం క్రికెట్ అభిమానులను మురిపించింది, ఇద్దరు స్టార్ ఆటగాళ్ల అభిమానుల మధ్య పెద్దగా విభేదాలు లేకుండా చేసింది. ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్నారు. ఇప్పటికే వారివారి టీమ్స్ ఒక్కో విజయం సాధించి మంచి జోష్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో ధోని, విరాట్ కోహ్లీతో తనకున్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సాధారణంగా ధోని తోటి క్రికెటర్లతో తనకున్న బాండింగ్ గురించి కానీ, స్నేహం గురించి కానీ పెద్దగా మాట్లాడడు. కానీ, విరాట్ కోహ్లీ అంటే మాత్రం ధోనికి కాసింత అభిమానం ఎక్కువే. ధోని కెప్టెన్‌గా ఉన్న సమయంలో ధోని టీమ్‌లోకి వచ్చాడు. అప్పటి నుంచి ధోని కెప్టెన్సీలోనే రాటుదేలిన కోహ్లీ, ధోని వారసుడిగా అతని తర్వాత టీమిండియా కెప్టెన్సీ పగ్గాలు కూడా అందుకున్నాడు. తాజాగా కోహ్లీ గురించి ధోని మాట్లాడుతూ.. "ఆరంభంలో కోహ్లీకి నాకు.. ఒక కెప్టెన్ ఇంక యంగ్ ప్లేయర్ మధ్య ఎలాంటి రిలేషన్ ఉండేదో అదే ఉంది. కానీ, కాలం గడుస్తున్న కొద్ది మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయిపోయాం. ఇప్పటికీ చాలా విషయాలు పంచుకుంటూ ఉంటాం" అంటూ తెలిపాడు. ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయి చాలా కాలం అయినా ఐపీఎల్ ఆడుతున్నాడు. ఐపీఎల్‌లో మాత్రమే ధోని, కోహ్లీ కలిసి మాట్లాడుకుంటారని చాలా మంది అనుకుంటూ ఉంటారు. కానీ, వాళ్లిద్దరూ తరచూ మాట్లాడుకుంటారనే ఇంట్రెస్టింగ్ విషయాన్ని ధోని వెల్లడించడంతో వైరల్‌గా మారింది. అయితే గతంలో అనేక సార్లు విరాట్ కోహ్లీ సైతం ధోని గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ధోని అంటే తనకు ఎంతో అభిమానమో కూడా వెల్లడించాడు. ఈ ఇద్దరు క్రికెటర్ల మధ్య ఉన్న ఈ బాండింగ్ చూసి క్రికెట్ ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. సాధారణంగా ఇద్దరు స్టార్ క్రికెటర్ల అభిమానుల మధ్య ఫ్యాన్ వార్ ఉంటుంది. కానీ, ధోని, కోహ్లీ ఒకరి గురించి ఒకరు ఇలాంటి విషయాలు వెల్లడించడంతో ఈ ఇద్దరు ఆటగాళ్ల అభిమానుల మధ్య పెద్దగా ఫ్యాన్ వార్ ఉండదు.

తెలుగురాష్ట్రం దినపత్రిక



# అంజలి స్టన్నింగ్ లుక్స్ !

%తెలుగు అమ్మాయి అయిన అంజలి తమిళ సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా దూసుకు పోతుంది. తెలుగులోనూ ఈమె పలు సినిమాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో స్టార్‌డం దక్కలేదు. తెలుగు సినిమాలతో పోల్చితే తమిళ్ సినిమాలతో అంజలికి ఎక్కువ గుర్తింపు లభించింది. ప్రస్తుతం తమిళ్‌లో పలు పెద్ద సినిమాల్లో నటిస్తున్న అంజలి సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా అంజలి ఏ ఫోటోలు షేర్ చేసినా సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది స్టైలిష్ లుక్‌తో పాటు గ్లామర్ పిక్స్ షేర్ చేస్తే వైరల్ కాకుండా ఎలా ఉంటాయి. సింపుల్ ఔట్ ఫిట్‌లోనూ స్టైలిష్ లుక్‌తో మెరిపించే విధంగా అంజలి సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే బ్యూటీఫుల్ మేకోవర్‌తో పాటు, డీసెంట్ హెయిర్ స్టైల్‌తో, డిఫరెంట్ డిజైనర్ ఔట్ ఫిట్‌ను ధరించిన అంజలి షేర్ చేసిన ఈ ఫోటోల్లో డిఫరెంట్‌గా ఫోటోలకు ఫోజ్‌లు ఇచ్చింది. నడుము అందం చూపించడంతో చూపు తిప్పుకోనివ్వడం లేదు. కొందరు హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే ఎబ్బెట్టుగా ఉంటుంది. కొందరు స్కిన్ షో చేస్తేనే వారి ఫోటోలను చూడగలం. కానీ అంజలి స్కిన్ షో చేయకుండానే తన అందంను చూపించి చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఒకప్పుడు కాస్త బొద్దుగా అనిపించే అంజలి ఇప్పుడు సన్నగా నాజూకుగా తయారు అయింది. సినిమాల్లో కంటే ఇలా ఫోటో షఉట్స్‌లో మరింత అందంగా కనిపిస్తుంది. అంజలి 1986 జూన్ 16న ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా రాజోలులోని ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది. అంజలికి ఒక సోదరితో పాటు ఇద్దరు సోదరులు ఉన్నారు. స్కూలింగ్‌ను రాజోలులో పూర్తి చేసిన అంజలి చెన్నైకి వెళ్లి మ్యాథ్స్‌లో డిగ్రీని పూర్తి చేసింది. కుటుంబ సభ్యుల మద్దతుతో అంజలి సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమాల్లో మొదట నటించిన పెద్దగా గుర్తింపు రాకపోవడంతో తమిళ సినిమా ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేసింది. మోడలింగ్‌లోనూ రాణించిన అంజలి 2006 సంవత్సరంలో పోటో అనే సినిమాతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత 2007లో తమిజ్ అనే సినిమాలో నటించడం ద్వారా తమిళ నాట గుర్తింపు దక్కించుకుంది. రెండు సార్లు ఉత్తమ నటిగా ఫిల్మ్ ఫేర్ అవార్డును సొంతం చేసుకున్న అంజలి తెలుగులో షాపింగ్ మాల్, జర్నీ వంటి డబ్బింగ్ సినిమాలతో గుర్తింపు దక్కించుకుంది. తెలుగులో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు లో నటించడంతో ఒక్కసారిగా టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకుంది. ఆ తర్వాత టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది.ఈ ఏడాది శంకర్ దర్శకత్వంలో వచ్చిన రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమాలోనూ అంజలి సెకండ్ హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. తెలుగులో ఈమె నటించిన గీతాంజలి అనే హర్రర్ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగులో మరిన్ని లేడీ ఓరియంటెడ్ సినిమాలను అంజలి చేసే అవకాశాలు ఉన్నాయి.



# కొత్త లుక్‌లో ఎన్టీఆర్

తెలుగు సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతుండగా, జపాన్ లో అయితే ఈ క్రేజ్ విపరీతంగా కనిపిస్తోంది. ముఖ్యంగా, ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం జపాన్ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ నటన చూసిన జపాన్ సినీ ప్రేమికులు ఆయనకు ఫిదా అయ్యారు. ఆ సినిమా తర్వాత, ఎన్టీఆర్ కు జపాన్ లో భారీ స్థాయిలో అభిమాన వర్గం ఏర్పడింది.

దేవర సినిమా - జపాన్ లో విడుదలకు సిద్ధమైన మహత్తర చిత్రం


ఆర్‌ఆర్‌ఆర్ తో ఎన్టీఆర్ కు వచ్చిన క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని, ఆయన తదుపరి చిత్రం దేవర జపాన్ లో విడుదల కానుంది. ఈ సినిమా కోసం జపాన్ ప్రేక్షకులు ఎప్పటినుండో ఎదురుచూస్తున్నారు. దేవర సినిమాకు సంబంధించి ప్రత్యేకమైన ప్రమోషన్లు అక్కడ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో, సినిమా విడుదలకు ముందే జపాన్ లోని తెలుగు ప్రేక్షకులతో పాటు స్థానిక సినీ అభిమానులలోనూ ఎన్టీఆర్ హవా స్పష్టంగా కనిపిస్తోంది. దేవర సినిమా ప్రమోషన్ల కోసం ఎన్టీఆర్ ప్రస్తుతం టోక్యో లో ఉన్నాడు. అక్కడకు వెళ్లినప్పటి నుంచి, ఆయన్ను చూసేందుకు జపాన్ అభిమానులు ఎగబడ్డారు. ఎన్టీఆర్ ను ప్రత్యక్షంగా చూడాలనే కోరికతో, అభిమానులు పెద్ద ఎత్తున ఆయన సదస్సులు, కార్యక్రమాలకు హాజరవుతున్నారు.

# శివ భక్తుడిగా మారిపోయాను: మంచు విష్ణు



శివ భక్తుడిగా మారిపోయాను: మంచు విష్ణు

డైనమిక్ హీరో విష్ణు మంచు ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రమోషన్లు వేగంగా సాగుతున్నాయి.అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. విశేషంగా ఈ సినిమాను ఏప్రిల్ 25న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.అందుకు అనుగుణంగా చిత్రబృందం విస్తృతంగా ప్రమోషన్లను చేపట్టింది.ఇటీవలే రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'కన్నప్ప' టీమ్ పాల్గొని సినిమాపై అంచనాలు పెంచింది.ఈ కార్యక్రమంలో హీరో విష్ణు మంచు మాట్లాడుతూ "నేను ఆంజనేయ స్వామిని ఎంతగా ఆరాధించేవాడినో అందరికీ తెలుసు. కానీ 'కన్నప్ప' చిత్రంతో శివ భక్తుడిగా మారిపోయాను.ఈ సినిమా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ముఖ్యంగా ప్రభాస్ పాత్ర ఎంత అద్భుతంగా ఉంటుందో ఊహించలేరు.ఈ సినిమా ద్వారా నేను ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 25న గ్రాండ్‌గా విడుదల కానుంది" అని తెలిపారు.నటుడు బ్రహ్మాజీ తన అనుభవాన్ని షేర్ చేస్తూ "కన్నప్ప లాంటి గొప్ప చిత్రంలో భాగమవ్వడం నా అదృష్టం.ఇలాంటి అవకాశం ఇచ్చిన దర్శకుడు నిర్మాతలకు కృతజ్ఞతలు. మా అందరి కెరీర్‌ను 'కన్నప్ప' ముందు, 'కన్నప్ప' తరువాత అని మాట్లాడుకునేలా మారుస్తుంది. విశేషంగా నా పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం విడుదల కావడం నాకు ఓ గొప్ప అనుభూతి. విష్ణు నటన చూసి ప్రేక్షకులు ఫిదా అవ్వడం ఖాయం. సినిమా మైండ్ బ్లోయింగ్‌గా ఉంటుంది" అని అన్నారు.కన్నప్ప సినిమాలో కీలక పాత్ర పోషించిన రఘుబాబు మాట్లాడుతూ, "ఈ చిత్రంలో నటించాలన్నది నా అదృష్టం. 'కన్నప్ప' అద్భుతంగా తెరకెక్కింది. విష్ణు మంచు ఈ సినిమాతో మరో స్థాయికి ఎదుగుతారు.సినిమా ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ మూవీని ప్రేక్షకులు థియేటర్లలో తప్పక ఆస్వాదిస్తారు" అని ఆశాభావం వ్యక్తం చేశారు.దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ ఈ సినిమాపై తన అనుభవాన్ని పంచుకుంటూ "2015లోనే విష్ణు 'కన్నప్ప' కథను అనుకున్నారు. 2016లో నేను శ్రీకాళహస్తికి వెళ్లి శివుడిని దర్శించుకున్నాను. అప్పుడే ఈ కథకు నేను సిద్ధమయ్యాను. ఇది కేవలం సినిమా కాదు శివ లీల. ఇంతకు ముందు నేను 'మహాభారతం' సీరియల్‌ను రూపొందించాను. ఆ సీరియల్‌ను ప్రేక్షకులు ఎంతగానో ప్రేమించారు. అలాగే 'కన్నప్ప'ను కూడా ప్రేక్షకులు గౌరవంగా ప్రేమగా స్వీకరిస్తారని నమ్మకం ఉంది. ఈ చిత్రంలో మోహన్ బాబు, ప్రభాస్, మోహన్‌లాల్ వంటి మహామహులు నటించారు. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు.



# 2025ని అట్టుడికించిన దిశా పటానీ

దిశా పటానీ ఎక్కడ ఉన్నా చిటపటలు అక్కడే! వేదిక ఏదైనా కానీ, అందరి దృష్టి తనపైనే ఉండేలా చూసుకుంటుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూా%) 2025 ప్రారంభ వేడుక కూడా దీనికి మినహాయింపు కాదు. లాంచింగ్ ఉత్సవంలో తనదైన గ్లామ్ షోతో దిశా అదరగొట్టేసింది. వేదిక వద్ద అద్భుతమైన నృత్యాలతో కవ్వించింది. ఒక రకంగా జిగేల్ రాణి మెరుపులతో అగ్గి రాజేసింది. భారీ ఈవెంట్ లో దిశా గ్లామర్ షో వెబ్ ని వేడెక్కించింది. స్టేడియం ఫ్లడ్ లైట్ల కింద మెరిసే షో-స్టాపింగ్ సిల్వర్ స్కర్ట్ సెట్ లో కనిపించింది. క్రిస్టల్ అలంకరణలు సీక్విన్‌లతో ఎంపిక చేసుకున్న దుస్తులు ఆకట్టుకున్నాయి. డ్యాన్స్ ఫ్లోర్ పై దిశా ప్రతి కదలికలు ఉద్రూతలూగించాయి. ఈ దుస్తులలో మెరిసే రాళ్లతో పొదిగిన నెక్‌లైన్ బ్రాలెట్ సంథింగ్ స్పెషల్ అని చెప్పాలి. దిశా రూపానికి అదనపు హంగును ఇది జోడించింది. హై-వెయిస్టెడ్ మినీ స్కర్ట్ దిశా టోన్డ్ ఫిగర్‌ను హైలైట్ చేసింది. తన అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్న దిశా పటాని బాలీవుడ్ టాప్ ఫ్యాషన్ ఐకాన్‌లలో ఒకరనడంలో ఎలాంటి సందేహం లేదు. ఐపిఎల్ 2025 ప్రారంభోత్సవంలో ఈ బ్యూటీ హై-ఆక్టేన్ గ్లామర్ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. దిశా ఇటీవల యోధ, కల్కి 2898 %ూణ%, కంగువ లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాల్లో కనిపించింది. తదుపరి %-%వెల్‌కమ్ టు ది జంగిల్%-% లాంటి భారీ చిత్రంలోను దిశా నటిస్తోంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339